అమృత్ కిరణ్ కథలపోటీలో సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

# నీ సుఖమే...

-మారగాని రాంబాబు

విశాఖ నగరంలో 'దృశ్య' యాడ్ ఏజెన్సీలో ఆరోజు అంతా సందడిగా ఉంది. ఆ యాడ్ ఏజెన్సీలో ఫోటోగ్రాఫర్ కం ఆర్టిస్ట్‌గా కొంతకాలం పని చేసిన కౌండిన్య ప్రమోషన్ మీద కలకత్తా వెళ్ళి - మళ్ళీ అదే సంస్థ మేనేజింగ్ డైరెక్టర్‌గా రాబోతున్నందుకు అందరికీ సంతోషంగా ఉంది.

వసుంధర, చందూలకి ఇంకా సంతోషంగా ఉంది.

చక్కగా అలంకరించిన రంగు రంగుల కాగితాలను



దాటి - అందంగా వ్రాసిన 'సుస్వాగతం' బ్యానర్ కిందుగా - మెత్తగా వచ్చి, ఆగిన మారుతీలోంచి దిగాడు కౌండిన్య.

అంతవరకూ వేచివున్న వాళ్ళంతా ఒక్కసారి ఎదురై స్వాగతం పలికారు.

"గుడ్‌మార్నింగ్ సార్. మీరు మన ఏజెన్సీకి యం.డి.గా రావడం మాకెంతో సంతోషంగా ఉంది కంగ్రాచ్యు

లేషన్స్" అంటూ సీనియర్ రమణమూర్తి అందించిన బొకేని అందుకుని అందరివైపూ చూసి చిర్నవ్వు విసిరి లోపలికి ప్రవేశించాడు కౌండిన్య.

కానీ తమను చూసి పలకరించకుండా లోపలికి పోవటం వసుంధర చందూలకి బాధ కల్గించింది. బాధ్యత వృత్త్యా అలా పలకరించలేదే మోనని సరిపెట్టుకున్నారు.

తనకి ఆరోజు పెద్దగా పనిలేకపోవటంతో కౌండిన్య ను పలకరిద్దామని వెళ్ళింది.

"హలో కౌండిన్యా ఎలా ఉన్నావు? ఇన్నాళ్ళు మమ్మల్ని మరిచావా కనీసం లెటర్ కూడా వ్రాయలేదు మూన్నెళ్ళ నుండీ? - బై ది బై కంగ్రాచ్యులేషన్స్, యండీ అయినందుకు," అంటూ బొకేనందించింది వసుంధర.

"థ్యాంక్స్" చెప్పి ఫైల్స్ చూడ్డంలో నిమగ్నమయ్యాడు కౌండిన్య.

"ఎలా ఉన్నావ్" అనికూడా పలకరించక ఫైల్స్ చూస్తుండటంతో, బాధకలిగి అక్కడ ఉండలేక పోయింది వసుంధర.

ఆ రోజు నుండి తనతో ముభావంగా మాట్లాడటం తను కొత్తదాని వలె - ప్రవర్తించడం విస్మయం కల్గించింది వసుంధరకి.

అదేమాట ఒకనాడు చందూతో కూడా అంది.

"అవును వాడీమధ్య పూర్తిగా మారిపోయాడు. అప్పట్లో ప్రకటల్ని అద్భుతంగా డిజైన్‌చేసి చిత్రీకరించడంలో పేరుగాంచాడు!

వాడు నా మిత్రుడు అని నేను గర్వంగా చెప్పుకునే వాడిని కానీ వాడు ఈరోజిలా ప్రవర్తించడం బాధగా ఉంది" అని బాధ వెళ్ళగక్కాడు చందు.

"కౌండిన్య ఎందుకిలా మారాడు?" అని అతని గురించి ఆలోచిస్తోన్న వసుంధరకి పాత జ్ఞాపకాలు గుర్తొచ్చాయి!

"చందూ! నాల్రోజుల్నించీ చూస్తున్నాను! కౌంగిన్య రావటం లేదు ఊరి కెళ్ళాడా?" అడిగింది వసుంధర.

ఆరోజు సాయంత్రం మార్కెట్‌నుండి వస్తోన్న వసుంధరకి కౌండిన్య ఇంటి తలుపు తెరిచి ఉండటం కనిపించింది.

అతను వచ్చాడేమో అని లోపలికి వెళ్ళిన వసుంధరకి బెడ్‌రూమ్‌లో చిన్నగా దగ్గూ, మూలుగూ విన్పించాయి. కౌండిన్య మంచం మీద దయనీయ స్థితిలో పడి ఉన్నాడు. టైఫాయిడ్ వచ్చి నాల్రోజుల్లోనే బాగా చిక్కిపోయి ఉన్నాడు అతను.

అంతా గ్రహించిన వసుంధర "ఏమి టిది కౌండిన్యా ఒక్కమాట కూడా చెప్పకుండా ఇలా" అంటూ ఏడ్చేసింది [illegible]

"ఏమీలేదు వసూ! నీకు తెలిస్తే అప్‌సెట్ అవుతావని" అతని మాటలు ఎక్కడినుంచో వస్తున్నాయి.

"అంటే నన్ను పరాయిదానిగా చూస్తున్నావుకదూ!" అంటూ ఏడుస్తోన్న ఆమె తల నిమురుతూ

"అదేంలేదు - వసూ! నువ్వు ఎప్పుడూ నాదానివే" అన్నాడు కౌండిన్య.

ఆ రోజునుండి ఆఫీస్‌కి సెలవ్ పెట్టి అతన్ని అంటి పెట్టుకుని కోలుకునేంత వరకూ సేవలు చేసింది.

"మేడమ్! యండీగారు పిలుస్తున్నారు" అన్న అటెండర్ మాటలతో నాటి జ్ఞాపకాలకి స్వస్తిపలికి ఆనందంగా కౌండిన్య గదిలోకి వెళ్ళింది.

"ఏమిటిది కౌండిన్యా? నన్ను మరిచావా? మనం పెళ్ళి చేసుకోవాలనుకున్నాం కానీ నీవు చేస్తున్నదేమిటి? మనిషేఅనుకున్నాను మనసుకూడా మారిపోయిందన్న మాట!" ఏడుస్తూ అంది వసుంధర.

"అప్పటి పరిస్థితులు వేరూ. ఇప్పటి పరిస్థితులు వేరూ నిన్ను నేను చేసుకోవడమేమిటీ?" అంటోన్న కౌండిన్య మాటలు పూర్తవకుండానే అక్కడినుండి కదిలింది వసుంధర.

★ ★ ★

ఫైల్ చూస్తోన్న కౌండిన్య "గుడ్ మార్నింగ్ సార్" అన్న మాటలకి తలెత్తి చూశాడు.

ఎదురుగా చందూ పక్కన గంభీరవదనంతో నిల్చుని ఉంది వసుంధర.

"యండీ కౌండిన్యగారూ! మేము పెళ్ళి చేసుకోబోతున్నాం. మా పెళ్ళికి తప్పక రావాలి మీరు" అంటూ వెడ్డింగ్ కార్డ్ అందించింది.

ఆమెవైపు పరిశీలనగా చూశాడు కౌండిన్య. ఆ క్షణంలో ఆమె ముఖంలోని భావాలను అర్థం చేసుకోలేకపోయాడు.

"చూడు మిష్టర్! అధికార మధంతో నన్ను కాదన్నావు! కానీ నేను నన్ను దేవతగా ప్రేమిస్తూ ఆరాధిస్తోన్న చందూని పెళ్ళి చేసుకుంటున్నాను - స్థిరంలేని మనసున్న నీలాంటి వాడిని చేసుకోలేకపోయినందుకు సంతోషంగా ఉంది" అంటూ బయటికి వెళ్ళిపోతోన్న వసుంధరని చూస్తోన్న కౌండిన్య మనసు బాధతో మూల్గింది.

"అవును వసూ! నాలాంటి వాణ్ణి చేసుకోనందుకు సంతోషంగానే ఉంటుంది.

నా ప్రవర్తనకు కారణం నీకేం తెలుసు. నన్ను చేసుకుని ఏం సుఖపడదామనీ. నేను సంసారానికి పనికిరానివాడనని నీకేం తెలుసు-

ఆరోజు కలకత్తాలో యాక్సిడెంట్ జరిగింది డాక్టర్లు చెప్పారు నేను దాంపత్య జీవితానికి పనికిరానని అందుకే ఇలా- నేను పెళ్ళి చసుకుంటున్నానని అబద్ధపు వెడ్డింగ్ కార్డు చూపి నిన్ను దూరం చేసుకున్నాను.

నన్ను చేసుకోనందుకు నీకు సంతోషంగానే ఉంటుంది. అవును వసూ! 'నీ సుఖమే నాకు ముఖ్యం... అంటూ బాధగా మూల్గింది అతని మనసు.

తన కోసమే ఎదుర్చూస్తూ ఉంటుందనుకొన్న వసుంధర పెళ్ళిచేసుకుంటోంది. వచ్చిన పని అవటంతో ట్రాన్స్‌ఫర్‌కు అప్లయ్ చేసుకుంటోన్న కౌండిన్యకు దూరంగా...

"నీ సుఖమే నే కోరుతున్నా అందుకే నిను ఏడి వెళుతున్నా" పాట లీలగా వీన్పిస్తోంది.


మారగాని రాంబాబు
1-257. భవానీపేట.
పులివెందుల.
కడపజిల్లా - 516 390.


★

# పరిచయం



పేరు : మారగాని రాంబాబు

స్వస్థలం : పులివెందుల, కడప జిల్లా

విద్యార్హతలు: ఎమ్మే, బి.ఇడి.,

పుట్టినతేది : 10-06-1971

హాబీలు : రచనలు చేయటం


అడ్రస్:
మారగాని రాంబాబు
1-257, భవానీపేట
పులివెందుల - 516 390
కడప జిల్లా.